22 న ఓటర్ల తుది జాబితా ప్రచురణ జరగాలి : పోలా భాస్కర్

విశాలాంధ్ర -తిరుపతి : ఎన్నికలకమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 ఓటర్ల తుది జాబితా ఈనెల 22 న ప్రకటించాలని, ప్రకటన అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు మరుసటి రోజే జాబితా అందించాల్సి ఉంటుందని రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ సూచించారు.బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో అబ్జర్వర్ గా మూడవ సమావేశం జిల్లా కలెక్టర్తో , ఇఆర్ఓలతో ఓటర్ల తుది జాబితా ప్రచురణ పై చేపట్టాల్సిన చర్యలపై రోల్ అబ్జర్వర్ పలు సూచనలు చేసారు. ముందుగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ముసాయిదా జాబితా 2023 అక్టోబర్ 27 ప్రకటించడం జరిగిందని, అన్ని రకాల ఫారమ్స్ 4,15, 235 అందాయని 0.17 శాతం మాత్రమే పరిశీలనలో వున్నాయని మిగిలినవి పరిశీలించి పూర్తి చేసామని అన్నారు. నియో జక వర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపి ఎస్ఎస్ఆర్ -2024 పై సమాచారం ఎప్పటిక పుడు అందించడం జరుగుతున్నదన్నారు. ఈనెల 22న ఓటర్ల తుది జాబితా ప్రచురణకు జిల్లా యంత్రాంగం సిద్దంగా వుందని వివరిం చారు. రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ జిలాల్లో అందిన పిర్యాదులు పూర్తిగా పరిష్కరించాలని, తుది జాబితా ప్రచురణ కోసం ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ బీటా వర్షన్ అందుబాటులోకి తెచ్చిన విష యం తెలుసు తప్పనిసరి ఏఇఆర్ ఓలు, ఇ ఆర్ ఓ లు పూర్తిస్థా యిలో మరోసారి పరిశీలించి ఓటర్ల జాబితా, సీరియల్ నెం బర్లు వంటివి నిర్దారణ

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 18 జనవరి 2024 8పేజీలు

గణతంత్ర దినోత్సవ వేడుకలను
విజయవంతం చేయాలి
- జెసి శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు: భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జేసి పి. శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని జేసి ఛాంబర్ నందు 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ తో కలసి జేసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు నిర్వహించడం జరుగుతుం దని, కార్యక్రమ పూర్తి పర్యవేక్షణ ఆర్డిఓ చిత్తూరు పర్యవేక్షించాలని, గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, స్టేజ్ డెకరేషన్ ను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ,సీటింగ్ ఏర్పాట్లను చిత్తూరు తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ ఏర్పాటును డిఈఓ, అసెట్స్ డిస్ట్రిబ్యూషన్, స్టాల్స్ ఏర్పాట్లను డిఆర్డిఏ పిడి, ప్రథమ చికిత్స కేంద్రం అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డి ఎం అండ్ హెచ్ ఓ,పారిశుద్యం,త్రాగునీరు వసతి ఏర్పాట్లను చిత్తూరు మున్సిపల్ కమిషనర్, స్టాల్స్ నందు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శనలో భాగంగా డిఆర్డిఏ, హౌసింగ్, వ్యవ సాయ శాఖ, ఉద్యాన శాఖ, విభిన్న ప్రతిభావంతులు, ఐసిడి ఎస్ సంబంధిత శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మీడియా ఏర్పాట్లను, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ను సమాచార శాఖ పర్యవేక్షించాలని,సంబంధిత అధికారులు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి పద్మనాభం ,చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల అధికారులు మురళి కృష్ణ, మధుసూదన్ రెడ్డి, శోభా రాణి, డి ఎస్ ఓ శంకరన్, డిపిఓ లక్ష్మీ, డిఈఓ విజయేంద్ర రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిఐఓ .రవిరాజు, చిత్తూరు తహశీల్దారు మురళి మోహన్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు అమలు చేస్తున్నాం: కలెక్టర్

సామాజిక సాధికారత మన రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యం: ఎం.పి.

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన "సామాజిక సమత సంకల్పం" కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం ఉదయం స్థానిక ఏపీఎస్ఆర్టిసి బస్టాండ్ సర్కిల్ నందు గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత కలిసి పూలమాల వేసి, మానవహారంలో పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో సామాజిక న్యాయం అమలు చేస్తున్నదని అన్నారు.

2లో

భక్తులకు నాణ్యమైన భోజనం అందించండి
- ఈవో కేఎస్ రామారావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రంలో బుధవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో కేఎస్ రామారావు మాట్లాడుతూ... ముక్కంటి అన్నప్రసాదం ఎంతో పవిత్రమైందన్నారు. భక్తులు ఈ అన్నదానసత్రంలో భోజనం చేస్తే పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. ఆలయ సిబ్బంది కూడా భక్తులకు నాణ్యమైన భోజనం అందించి వారిని తృప్తి పరచాలన్నారు. ఇలా చేస్తే ఆలయ ఖ్యాతి మరింత పెంచవచ్చని రామారావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉరకలేసి పరుగెత్తిన
ఊరుగిత్తలు

ఉసూరమన్న యువత
జన సందోహం నడుమ హుసారుగా జల్లికట్టు

విశాలాంధ్ర - చంద్రగిరి: సంక్రాంతి సంబరాలలో చివరి రోజు అయిన బుధవారం మండ లంలో జన సందోహం నడుమ జల్లికతోత్సవం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకు న్నారు. ఊరు గిత్తలు ఉరకలేసి పరిగెత్తగా యువత కోడెగిత్తల మెడలో కట్టిన పలకలను సొంతం చేసుకునేందుకు నానా తంటాలు పడి చేజిక్కం చులేక ఉసూరుమన్నారు. మండలంలోని మల్లయ్యపల్లి దోర్నకంబాల మండపం పల్లి గంగుడుపల్లి గ్రామాలలో జల్లి కట్టు ఉత్సవాలు ఉత్సాహంగా జరిగాయి. బుధవారం నిర్వహించిన జల్లికట్టును వీక్షించేందుకు జిల్లా నలుమూలల నుండి రాష్ట్రేతర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేశారు. వీధులన్నీ విసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయాయి. మహిళలు మేడలు మిద్దెలెక్కి ఆసక్తికరంగా జల్లికట్టును వీచించారు. పశువుల ను నిలువరించేందుకు యువకులు ఉత్సాహం చూపారు. ఎద్దు లకు కట్టిన పలకలను సొంతం చేసుకునేందుకు పోటపడ్డారు. పశువుల యజమానులు వాటికి దేవతామూర్తుల ఫోటోలు

2లో

అంగరంగ వైభవంగా అశేష జన వాహిని నడుమ
కొండచుట్టు ఉత్సవం

అశ్వవాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర - చంద్రగిరి: సంక్రాంతి పర్వదినాలలో చివరి రోజు అయిన బుధవారం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ కొండ చుట్టు ఉత్సవం అశేష జన వాహిని నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారు అశ్వవాహనంపై ఊరేగుతూ కొండ చుట్టూ ఊరేగుతూ ప్రజలకు అభయమిస్తూ కటాక్షించారు. సత్య ప్రమాణాలకు కొలువైయున్న శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ను ఆలయ ప్రధాన అర్చకులు సూరి స్వామి బాలాలయంలో అమ్మవారికి వేకువజామున అభిషేకం జరిపించారు. తదుపరి విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ అర్చకులు అమ్మవారి ఉత్సవ మూర్తిని వాహనం మండపంలో వేంచేయింప చేసి అశ్వ వాహనంపై అధిష్టించి వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు బంగారు ఆభరణాలు ను అలంకరింపచేసి మేల తాళాలు మంగళ వాయిద్యాలు బాండ్ భజంత్రీల నడుమ వాహన సేవను కన్నుల పండుగ నిర్వహిస్తూ పాత పేట వద్దగల శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం వద్ద ఉంచగా భక్తులు అమ్మవారిని దర్శించి మొక్కులు మొక్కుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు, ఆలయ అధికారి పుట్టారెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ద్రౌపతి సమేత ధర్మరాజుల తో సహ పట్టణం లోని గ్రామ దేవతలు కోటలోని ముత్యాలమ్మ, ద్వారకా నగర్ వద్ద గల మిట్ట గంగమ్మ, రాయల పురం గ్రామానికి చెందిన

2లో

కొండచుట్టు ఉత్సవం

(మొదటి పేజీ తరువాయి) రేణుక మాతమ్మ, కొత్తపేట అంకాలమ్మ వాహనాలను ఆయా కమిటీ సభ్యులు సుందరంగా తీర్చిదిద్ది వెంటరాగా అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతూ మంగళ వాయిద్యాలు మేళ తాళాలు బ్యాండ్ భజంత్రీలు వివిధ వేషధార ణలతో కలంకారులు కోలాటాలు చెక్కభజనలకు ముందుకు ఊరేగి వెళుతూ అగరాల వద్ద గల ఆరివేటి గంగమ్మ ఆలయం వద్ద వేంచేయింప చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆలయం వద్దకు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనం తరం ఆరేవేటి గంగమ్మ వాహనం పులిత్తి వారి పల్లి వరకు రాగా అమ్మవారు, ద్రౌపతి సమేత ధర్మరాజుల వాహనం కొండ చుట్టూ తిరుగుతూ అనంతగురప్పగారి పల్లి, కొటాల నాగయ్యగారి పల్లి, రెడ్డివారిపల్లి, మీదుగా భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూ గురువారం ఉదయం ఆలయం చేరుకుంది. అగరాల, నాగయ్య గారి పల్లి గ్రామాలలో గ్రామస్థులు వాహనదారులకు భక్తులకు అన్నప్రసాదాలను అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు వాహన రాకపోకలను బైపాస్ రహదా రిలో దారి మళ్ళించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీ సు లు అమ్మవారి వెంటే ఉంటూ ఆలయం చేరేవరకు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

22 న ఓటర్ల తుది జాబితా ప్రచురణ జరగాలి

(మొదటి పేజీ తరువాయి) జరగాలని అన్నారు. నియోజక వర్గాల వారిగా జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని వారివద్ద తప్పనిసరి రసీదు పొందాలని అన్నారు. ఇక కొత్త ఓటర్లకు కార్డుల ప్రింటింగ్ , పంపిణీ పై ఎన్నికలకమిషన్ అనుమతితో త్వరగా ఓటర్లకు అందించాలని అన్నారు. ప్రతి కొత్త నమోదు , తొలగింపు, మార్పు ఓటర్ల కు సంబంధించి ఫైల్స్ సిద్ధంగా వుండాలని, ఎన్నికల కమిషన్ పరిశీలనలో వీటిని పరిశీలిస్తారని అన్నారు. ఈ సమీక్షలో తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఆర్డిఓ లు కిరణ్ కుమార్ , నిశాంత్ రెడ్డి, చంద్రముని, శివశంకర్ రెడ్డి, ఎ ఇ ఆర్ ఓ లు , సెక్షన్ సూపరిన్ టెన్ డెంట్ చంద్ర శేఖర్ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు అమలు చేస్తున్నాం: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ఈ నెల జనవరి 19 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో దాదాపు రూ. 400 కోట్లతో సుమారు 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడస్టల్ తో కలిపి 210 అడుగులు ఉంటుందని ఆ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం లో భాగంగా జిల్లాలో ఈ నెల జనవరి 4 నుండి 19 వరకు వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విగ్రహం విజయవాడ నడి బొడ్డున ఏర్పాటు చేయడంతో ఇది విజయవాడకే కాదు మన యావత్ ఆం.ప్ర రాష్ట్రానికి తలమానికంగా (ఐకాన్ గా) ఉంటుందని తెలిపారు. సచివాలయ స్థాయిలో కూడా వివిధ రకాల వక్తలతో గ్రామస్తులందరికీ వివరించి సమతా భావాన్ని పెంపొందించే కార్యక్రమాలను రూపొందించి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రతి సచివాలయం నుండి నలుగురు నుండి ఐదు మందిని ఈ నెల జనవరి 19వ తారీకున విజయవాడలో జరిగే డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బస్సు ఏర్పాటు చేసి పంపడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు అంబేద్కర్ భావజాలాన్ని ప్రజలకు తెలియజేసి మన రాష్ట్ర ప్రభుత్వం తదనుగు ణంగా అంబేద్కర్ భావజాలంతో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించేలా కార్యక్ర మాల రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని, ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహిం చడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. తిరుపతి ఎం.పి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని విజయ వాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయా లకు అనుగుణంగా రాష్ట్రంలో నేడు పరిపాలన సాగుతోందని బడు గు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి కుటుంబాలలో ఆర్థిక స్థిరత్వం, సమాన త్వం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నా రు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, బి.సి వెల్ఫేర్ అధి కారి భాస్కర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు.

ఊరుగిత్తలు

(మొదటి పేజీ తరువాయి) కట్టి బరిలోకి దింపటం ఆకర్షణీయంగా నిలిచింది. చెదురు ముదురు సంఘటనలు తప్ప అద్యంతం ఎడ్ల పందాలు ప్రశాంతంగా ముగి సాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వల్లిపేడు గ్రామంలో విషజ్వరాలు

విశాలాంధ్ర–చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం , చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామంలో విషజ్వరాలు విలయతాండవం చేస్తున్నాయి. 2000 జనాభా ఉన్న గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంది. వైద్యులు, సిబ్బంది వారి వంతు వైద్య సేవలు అందచేస్తున్నా , డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర వైరల్ జ్వరాలతో బాధితులు ఎక్కువ మంది ఉండటంతో, అదుపులోకి రావడం లేదు. సర్పంచ్ వెంకటరమణ, వైస్ యంపీపీ పోలుబోయిన చెంగయ్య, సీనియర్ నాయకులు యద్దల మధుసూధనరెడ్డి , ఉపాధ్యాయుల యంయల్ సి పర్వతరెడ్డి చంద్రశేఖర రెడ్డి తదితర నేతలు వల్లిపేడులో కొలువు తీరి ఉండటం గమనార్హం. ఇక్కడ ప్రత్యేక వైద్యశి బిరాన్ని ఏర్పాటు చేయాలని బాధితులు కోరుకుంటున్నారు. ఈ విషయం స్థానిక శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు దృష్టికి చేరినట్లు లేదు. డియం అండ్ హెచ్ వో తక్షణమే దీనిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వైద్యం పై తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ రాష్ట్రంలోని పేదలందరికీ తెలిసిన విషయమే. మరి వైద్యాధికారులు స్పందన కోసం వేచిచూద్దాం.

‘రా... కదలిరా’ సభను జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: వెంకటగిరిలో ఈ నెల 19వ తేదీ శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ‘రా...కదలిరా’ సభను జయప్రదం చేయాలని నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు, శ్రీకాళహస్తి పరిశీలకులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ‘రా... కదలిరా’ సభకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వెంకటగిరిలో జరిగే చంద్రబాబునాయుడు సభకు శ్రీకాళహస్తి నుంచి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో 57శాతం ఓట్లతో తెలుగుదేశం–జనసేన పార్టీ కూటమి రాష్ట్రంలో 160 సీట్లు సాధిస్తుందని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జోస్యం చెప్పారు. అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఆయన కోరారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక శ్రీకాళహస్తిలో బొజ్జల కుటుంబంతో తనకు విడదీయరాని బంధం ఉందన్నారు. శ్రీకాళహస్తి అంటే బొజ్జల... బొజ్జల అంటే శ్రీకాళహస్తి అన్నారు. అనంతరం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడుకు శ్రీకాళహస్తి అంటే ప్రత్యేక ప్రేమ అన్నారు. నాలుగేళ్ల వ్యవధిలో ఆయన శ్రీకాళహస్తికి మూడు పర్యాయాలు వచ్చారన్నారు. వెంకటగిరిలో జరిగే ‘రా... కదలి రా’ బహిరంగ సభకి శ్రీకాళహస్తి నుంచి భారీగా కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. ఇక మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నియోజకవర్గం నుంచి ప్రజలు రా కదలి రా సభకు కదలి రావాలని...శ్రీకాళహస్తిలో బొజ్జల తోనే టీడీపీ జెండా ఎగురుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, క్లస్టర్, యూనిట్, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా పార్వేట ఉత్సవం

విశాలాంధ్ర– తిరుపతి: తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో బుధవారం పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది కనుమ పండుగ మరునాడు పార్వేట ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భ ంగా సాయంత్రం 4 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి రేణిగుంట రోడ్డులోని పార్వేట మండపానికి ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి ఆస్థానం నిర్వహించారు. స్వామివారి వేటను తిలకించడానికి పారువేట మండపానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసారు. తిరిగి నగరవీధుల్లో ఊరేగింపుగా ఉత్సవమూర్తులను సాయంత్రం 6.30 గంటలకు ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ, విజివో బాలిరెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

అట్టహాసంగా స్వర్ణముఖినది ఏటి పండగ

విశాలాంధ్ర – నాయుడుపేట : నాయుడుపేట పట్టణం సమీపంలో స్వర్ణముఖి నదితీరాన నాయుడుపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్ణముఖినది ఏటిపండుగ రెండవరోజు బుధవారం వైభవంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట పురప్రజలు వేలాది సంఖ్యలో హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక,వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృ ష్ణారెడ్డి,కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ హై వే కాంట్రాక్ట్ అధికారుల నిర్లక్ష్యం యువకుడి బలి

విశాలాంధ్ర – గుడిపాల : బెంగళూరు టు చెన్నై ఎక్స్‌ప్రెస్ హై వే పనులు శరవేగంగా జరుగుతున్నవి అందులో భాగంగా గుడిపాల మండలం కేంద్రం 190 రామాపురం వద్ద చిత్తూరు టు వేలూరు బెంగళూరు టు చెన్నై జంక్షన్ వద్ద ప్రక్కనే ఉన్న గుట్ట భాగం తొలగించే క్రమము లో బండరాళ్లను పేలుడు పదార్థాలతో నిర్లక్షంగా పేల్చడం వలన అక్కడ పని చేసే కాంట్రాక్ట్ కూలి బండరాయి మీద పడి అక్కడికక్కడే మృతి చెందాడు, మహ్మద్ ఇషాద్ రాజ్(28) , ముంతాజ్ ఆలమ్, బీహార్ వాసి విషయం తెలుకొని సంఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు మరియు మండల తహసీల్దారు బాబు రాజేంద్ర ప్రసాద్, మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మొంటో కార్లో కాంట్రాక్ట్ దారు మరియు సబ్ కాంట్రాక్ట్ రాకేష్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ చిత్తూర్, కాంట్రాక్ట్ దారు నిర్లక్ష్యం తో కనీస ప్రమాద హెచ్చరికలు కూడా వాడకుండా పనిచేస్తున్నారు, పనివారికి హెల్మెట్లు, సేఫ్టీ జాకెట్లు కూడా అందజేయకుండా పంచేయించుకున్న వైనం, గత వారం లో కూడా గుడిపాల మండలం పశుమంద గ్రామం లో కూడా ఇదే విధం గా బండరాళ్లను పేల్చి కొంత మంది ప్రజలకు స్వల్ప గాయాలతో బయట పడ్డారు, కొన్ని ఇళ్లు స్వల్ప ప్రమాదమునకు గురి అయ్యాయి, ఇది ఇలా ఉండగానే ఈ రోజు ఈ సంఘటన కలిచి వేస్తున్న వైనం, అధికారులు ఇక నైనా స్పందించి తగు చర్యలు తీసోవల్సింగా ప్రజలు కోరారు.

శ్రీశక్తి పీఠం ప్రతినిధులచే

అమ్మవారికి సంప్రదాయ బద్ధంగా సారె



విశాలాంధ్ర– రామచంద్రపురం : మండలంలోని రాయలచెరువుపేటలో గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠం ప్రతినిధులచే ఊరేగింపుగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ మహిళలు కర్పూర హారతులు పట్టి సారె సమర్పించారు అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ ఉత్సవాల్లో పాల్గొ న్నారు ఇందులో భాగంగా అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపారు మహిళలు పొంగళ్ళు పెట్టిన అనంతరం అమ్మవారికి నైవే ద్యం పెట్టి పూజలు నిర్వహించారు అందులో కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడల్లో యువత, ముగ్గులు పోటీలో మహిళలు పాల్గొని విజేత లుగా నిలిచిన వారికి ఆలయ నిర్వాహకులు గ్రామస్థులు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు మహిళలు గొబ్బిళ్ళపాటలతో ప్రేక్షకుల హర్షధ్వనాలు మధ్య ఆట పాటలతో అలరించారు అనంతరం ఆలయ కార్యనిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి గ్రామ ఊరేగింపు తోట ఉత్సవం ఈ రోజు ముగిసిందన్నారు శుక్రవారం పొంగళ్ళుకార్యక్రమం ఉంటుం దని చెప్పారు అమ్మవారి పూజా కార్యక్రమంలో ప్రజలు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. .సర్పంచ్ మాదాసు మురగయ్య, మాజీ సర్పంచ్ మేకల తిరుమలరెడ్డి, ఆర్ వెంకటముని శక్తి పీఠంప్రతినిధులు,శ్రీ కాంత్, ప్రసాద్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి

- బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం 28వ వార్డు పరిధిలోని మిట్టకండ్రిగ, హౌసింగ్ బోర్డు కాలనీ, బృందమ్మ కాలనీల్లో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలను గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... శ్రీకాళహస్తి ప్రశాంతంగా ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని బొజ్జల రిషితారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సత్రవాడ ప్రవీణ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జి కంతా రమేష్, యూనిట్ ఇంచార్జి ప్రకాష్ నాయుడు, భాస్కర్ గౌడ్, గంగిరెడ్డి, ఆనంద్, మురగయ్య, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఫోటోగ్రాఫర్ జయ శేఖర్‌కు సన్మానం

విశాలాంధ్ర -తిరుపతి : టీటీడీ ఫోటోగ్రాఫర్ జయ శేఖర్ టీటీడీ చీఫ్ ఫోటోగ్రాఫర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా టిటిడి పరిపాలన భవనంలో ఆయన చాంబర్ నందు ప్రెస్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేఖర్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవుని కార్యక్ర మంలో మరెన్నో కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం భగవంతుడు కల్పించినందుకు దేవదేవుడైన వెంకటేశ్వర స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కె.రాధాకృష్ణ యాదవ్, సెక్రటరీ లావణ్య కుమార్ ,స్టేట్ లీడర్ గిరిబాబు ,కమిటీ మెంబర్స్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్ రామకృష్ణ ,రఫీ, శ్రీనివాసులు, సోమశేఖర్ ,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాడి పోరాడి సాధించి తీరుతాం

విశాలాంధ్ర- సత్యవేడు: తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడి పోరాడి తీరుతాం సాధించి సాధించి తీరుతాం అన్న నినాదాలతో అంగనవాడి కార్యకర్తల ఆందోళన కొనసాగుతోంది. అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మెట్టు దిగి రాకపోవడంతో ఆందోళన ఉధృత రూపం దాల్చింది. ఇందులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె బుధవా రంతో 37వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పలువురు పూలమాలలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించిన పోరాటం ఆగే ప్రసక్తే లేదన్నారు. అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం ఐదుఆరుసార్లు చర్చలు జరిపిన ప్రజలు శూన్యమ న్నారు.సమస్యలను పరిష్కరించ దానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాల న్నారు.అధికారంలోకి రాక మునుపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.అంగన్వాడి కార్యకర్తలు సమస్యలను పరిష్కరించక పోగా ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చి ప్రయోగించడం సమంజసం కాదన్నారు.ఈ తాటాకు చప్పళ్లకు అంగన్వాడి కార్యకర్తలు ఎవరు బెదిరేది లేదన్నారు.ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.అంతమునుపు ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరుపై అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మురళి,అంగన్వాడి కార్యకర్తల నాయకులు నిర్మల,భువన,సరళ,శాంతి ఝాన్సీ కాంతమ్మ భారతి నాగరాజు మంజుల చందా మరి విజయ పార్వతి అనురాధ సుజాత,బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కూటర్ ను ఢీకొన్న కారు స్కూటరిస్ట్ మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి బైపాస్ రహదారి సర్వీస్ రోడ్లో బుధవారం ఉదయం స్కూటర్ ను కారు ఢీకొనడంతో స్కూటరిస్ట్ గంగాధరం 48 సం. తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం నిరశింగాపురం గ్రామానికి చెందిన గంగాధరం పుట్టాలమ్మ ఆలయం ఎదురుగా వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం చంద్రగిరి నుంచి ఐతేపల్లి వద్ద గల అయ్యప్ప స్వామి దర్శనానికి స్కూటర్ లో బయలుదేరారు. చంద్రగిరి బైపాస్ రహదారి సర్వీస్ రోడ్ లో వెళుతున్న గంగాధరం స్కూటర్ ను మహల్ క్రాస్ సమీపంలో తిరుపతి నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న కారు బలంగా వెనుక వైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో స్కూటరిస్ట్ కిందపడి తీవ్ర రక్తగాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. గంగాధరం కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. చంద్రగిరి పోలీసులు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రగిరిలో ఫ్లెక్సీల రగడ

ఫ్లెక్సీలను తొలగించేందుకు అధికారుల ప్రయత్నం అడ్డుకున్న టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర - చంద్రగిరి: సంక్రాంతి పర్వదినాలలో చివరి రోజు అమ్మవారి కొండ చుట్టు ఉత్సవాలను చంద్రగిరిలో వైభవంగా నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రహదారులకు పక్కన భక్తులను ఆహ్వానించే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ యువత ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించేందుకు చంద్రగిరి పంచాయతీ ఈవో మహేశ్వరయ్య మంగళవారం ఉదయం తమ సిబ్బందితో ఫ్లెక్సీలు వద్దకు చేరుకుని తొలగించే ప్రయత్నం చేశారు. తాము ప్రజాజీ వనానికి ఇబ్బంది లేకుండా గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ కొండ చుట్టు ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలకు ఆహ్వానం పలికే విధంగా ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వీటిని మీరు ఎలా తొలగిస్తారని టిడిపి శ్రేణులు అడ్డుకోవడం జరిగింది. దీంతో కొద్దిసేపు పంచాయతీ ఈవో తెలుగుదేశం పార్టీ యువత మధ్యన వాగ్వాదం నెలకొంది. ఫ్లెక్సీలు ఏర్పాటుకు అను మతి లేని కారణంగానే పై అధికారుల ఆదేశంతో తొలగించడానికి వచ్చామని ఈవో వివరణ ఇచ్చినప్పటికీ యువత అందుకు సుముఖత చూపలేదు. అప్పటికప్పుడే అనుమతి కోసం చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తూ మండల అభివృద్ధి అధికారానికి కాపీ జత చేశారు. మా ఈ ఫ్లెక్సీలు రెండు రోజులు ఏర్పాటుకు ఎలాంటి పంచాయితీ రుసుము చెల్లించడానికైనా తాము సుముఖంగా ఉంటున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాలతోనే మండల అభివృద్ధి అధికారి తమ దిగవస్థాయి సిబ్బందికి ఫ్లెక్సీలు తొలగించడానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెదేపా శ్రేణులు ఆరోపిం చారు. ప్రాణాలైనా అర్పిస్తాం మా ఫ్లెక్సీలను తొలగించేందుకు ఒప్పుకునేది లేదని వారు భీష్మించుకున్నారు. గ్రామదేవత శ్రీ మూలస్థానం ఎల్లమ్మ ఏ ఒక్క పార్టీకే పరిమితం కాదని అన్ని పార్టీల ఆరాధ్య దైవం అని ఏ పార్టీ వారైనా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులను ఆహ్వానించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవచ్చని ఇతర పార్టీల నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే తమకు అభ్యంతరం లేదని వారు తెలిపారు. ఒకవేళ ఇందులో స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రమేయం ఉంటే ఇలాంటి రాజకీయాలు తగమని తెదేపా శ్రేణులు సున్నితంగా హెచ్చ రించారు. చంద్రగిరి పాతపేట రెడ్డి వీధి సర్కిల్ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ/కటౌట్లు ల విషయంలో ఈ వివాదం చెలరేగింది. చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాలతోనే అధికారులు అత్యుత్సాహం చూపించారా లేదా ఆయన మన్ననలు పొందటానికి దూకుడుగా వ్యవహరించారా అన్నది చర్చనీయాంశం అయింది. చెవిరెడ్డి ప్రమే యం లేకుండానే అధికా రులే దూకుడుగా వ్యవహరించి ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో శాంతి బద్రతల సమస్య రేకెత్తే విధంగా ప్రవర్తించిన అధికారులను ఆయన మందలించాల్సి ఉంది. అలా కాకుండా రాజకీయ దురుద్దేశంతో తానే అధికారులను ఆదేశించి ఉంటే భవిష్యత్తులో పర్యావసానం ఎదుర్కోవాల్సి ఉంటుందని తెదేపా శ్రేణులు ఆరోపించారు. సున్నితమైన ఇలాంటి విషయాలలో అధికారులు ఆచీతూచి అడిగేసి అప్రమత్తంగా వ్యవహరించి శాంతి భద్రలను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ వ్యవహా రంలో క్షేత్రస్థాయిలో అడ్డుకొని ఫ్లెక్సీలను తొలగించటానికి తన సిబ్బందితో వెళ్ళిన పంచాయతీ ఈవో ఈ సంఘటనలో బలి పశువు అయ్యారు. విషయం తెలిసి చంద్రగిరికి విచ్చేసిన ఎంపీడీవో బాలజి నాయక్ పరిస్థితులను సమీక్షించారు. టిడిపి నాయకులను కార్యాల యానికి రమ్మని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తాను తొలగించ మనలేదని శాంతి భద్రతలు దృశ్యా తానే ఏ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు ఉన్నా తొలగించమని తెలిపానని తెలిపారు. తర్వాత ఎవరి తోనో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని చక్కబెట్టడంతో వివాదం సద్దుమ ణిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యంనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌష్ బాషా, చంద్రగిరి మండల యువత అధ్యక్షులు రాజుల గారి వినోద్ రెడ్డి, నాయకులు రాజులు గారి అనిల్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, కాపు వీధి సునీల్,ప్రభాకర్ నాయుడు, యువ నాయకులు ఉన్నారు. ఇదిలా ఉండగా పైనుంచి ఆదేశాల్లో ఏమో కానీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి రాత్రి టిడిపి నాయకులను అదుపులోకి తీసుకొని తిరుపతి అంతా తిప్పించి తిరిగి చంద్రగిరిలో వదిలారు. బుధవారం అమ్మ వారికి టిడిపి నాయకుడు జిల్లా ఉపాధ్యక్షులు గౌష్ భాషా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే క్రమంలో పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ద్వారా బుధవారం ఉదయం బస్టాండ్ వద్ద గల వినాయక స్వామి ఆలయం నుండి పట్టు వస్త్రాలను సమర్పించడానికి ఊరేగింపుగా వెళ్లారు. తర్వాత వచ్చిన శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుమ్మలగుంట వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి టిటిడి పట్టు వస్త్రాలను సమర్పించడానికి శ్రీరాముల దేవాలయం నుండి పట్టు వస్త్రాలను సమర్పించటానికి బయలుదేరారు. ఒకరు ముందు వెళ్ళి ఉన్నారు కదా ఆ కార్యక్రమం అయిన తర్వాత శాసనసభ్యులను పోలీసులు పంపించాల్సి ఉండగా వారు ఆలయం నుండి రాకముందే పోలీసులు పంపడంతో ఆలయం వద్ద తెలుగుదేశం పార్టీ, వైకాపా నాయకులు ఎదురు పడటంతో కొద్దిసేపు అక్కడ పరస్పర ఆరోపణలతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇలాంటి సంఘటనకు పోలీసులు అవకాశం ఇచ్చి ఉండకూడదని పులివర్తి సుధా రెడ్డి పోలీసులను నిలదీశారు. అధికారుల అత్యుత్సాహం వైఫల్యం కారణంగానే పట్టణంలో శాంతి బద్రతల సమస్య తలెత్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

శ్రీకృష్ణదేవరాయులు సేవలు చిరస్మరణీయం

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయనగర సామ్రాజ్యధీశులు శ్రీకృష్ణదేవ రాయలు సేవలు చిరస్మర ణీయమని శ్రీకాళహస్తి శాసనస భ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. శ్రీకృష్ణదే వరాయలు జయంతిని పురస్కరించుకుని బుధవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ సుపథ మండపంలో గల శ్రీకృష్ణదే వరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బియ్యపు మధుసూదనరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీకృష్ణదేవ రాయలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుమారు 80 చెరువులు నిర్మించారన్నారు. ఈ చెరువుల కారణంగా నేడు రైతులు పుష్కలంగా పంటలు పండించుకుంటున్నారన్నారు. ఆలయాల అభివృద్ధికి శ్రీకృష్ణదేవరాయలు చేసిన కృషి మరువలేనిదన్నారు. శ్రీకృష్ణదేవ రాయలును నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించినందుకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, కాపు సోదరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీకృష్ణదేవరాయలును స్మరించుకుంటున్నామని తెలిపారు. అంటే శ్రీకృష్ణదేవరాయలు విలువలతో కూడిన వ్యక్తి అన్నారు. తన జీవితం దేశం కోసం అర్పించినాడన్నారు. అలాంటి మహనీయుడికి నివాళులర్పించడం అదృష్టంగా భావించాలన్నారు. ఇక బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ జయంతిని పుష్కరించుకుని నివాళులు అర్పించడం సంతోషంగా ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి ఏర్పాటు చేసే కార్యక్రమంలో అందరూ కలిసి పాల్గొనే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కాపు సంఘం నాయకులు పూల కృష్ణమూర్తి, ఉప్పు కిష్టయ్య, మందల సుబ్రహ్మణ్యం, కొట్టే సత్యం, మందల బాలాజీ, పగడాల రాజు, పత్తి మణి, మున్నా రాయల్, జయశ్యామ్ రాయల్, చింతామణి పాండు, సెన్నీరు కుప్పం శేఖర్, గణేష్, కంతాఉదయ్ కుమార్, అమరనాథ్, కొట్టే నరేష్, తీగల భాను, మైనంపాటి మస్తాన్, సూరా సురేష్, ముత్యాల వెంకట కృష్ణ, గంగాధర్, కృష్ణ, జలగం కిషోర్, అంజూరు కృష్ణ, తేజు, బుగ్గ హరి, అంజూరు వెంకటేష్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే ఖచ్చితంగా పోటీలో ఉంటా

కనుమూరి రవి చంద్ర రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి: వైసీపీ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే కచ్చితంగా వెంకటగిరి వైసిపి టికెట్ పై పోటీ చేస్తానని వైసిపి జాతీయలి అధికార ప్రతినిధి కనుమూరు రవి చంద్రారెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఆయన వెంకటగిరి లోని పోలేరమ్మను దర్శించుకున్న తర్వాత ఈయన ఈ హాట్ కామెంట్స్ చేశారు గత కొద్ది రోజులుగా మీరు వెంకటగిరి టికెట్ పై పోటీ చేస్తారన్న ఊహాగానాలు వస్తున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకి సమాధానం ఇస్తూ వైసీపీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి సూచనలతో పనిచేస్తాఅధికార ప్రతినిధిగా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాటు ఇంగ్లీష్ హిందీ తెలుగు మీడియా ముందుకు తీసుకెళ్లి సుమారు 130 పైచిలుకు అభివృద్ధి పనులపై అవగాహన కల్పించడం నా లక్ష్యం అధిష్టాన నిర్ణయం మేరకు వెంకటగిరి కి వస్తా అని తెలిపారు రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని తపన కలిగిన ప్రతి వ్యక్తి పోటీలో ఉండడం తప్పేం కాదని అధిష్టానం ఆదేశాల మేరకే కష్టపడి పనిచేసి వైసీపీ పార్టీని అధికారంలోకి తీసుకోవడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు పేద ప్రజలకు మేలు జరగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని నా ఎస్టి నా బిసి నా ఓ ఎస్ టి ధైర్యంగా చెప్పే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పోయిన జాతరలో పోలేరమ్మ తల్లికి ఒక అపచారం జరిగిందని ఆ అపచారానికి తగిన పరిహారం నేనే చెల్లించుకుంటానని తెలిపారు సంక్షేమ పథకాలు అభివృద్ధి అమలు జరగాలంటే పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు.

ఘనంగా నురువి ఆసుపత్రిలో పొంగల్ ఉత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి : వేలూరులోని నురువి ఆసు పత్రిలో పొంగల్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఐక్యతా పొంగల్ పేరుతో వైవిధ్యంగా, వ్యవసాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగను నురువి ఆసుపత్రి వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ జీవి సంపత్ అధ్వర్యంలో జరిగాయి. తమిళుల సంస్కృతి సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేశాయి. తమిళ సంప్రదాయ వస్త్రధారణ, ఘనకీర్తిని తెలియజేసేలా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సంపత్ మాట్లా డుతూ ఈ పండుగ రైతులకు అంకితమని అన్నారు. తమిళనాడుతో పాటు పొరుగు రాష్ట్రాల్లోని తమిళ ప్రజల కుల మతాలకు అతీతంగా సామరస్యం, సమానత్వానికి ప్రతీకగా పండుగను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, యాజమాన్యం సిబ్బంది, పారా మెడికల్ ఉద్యోగులు పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. డాక్టర్ సంపత్ తో పాటు, వైస్ ఛైర్ పర్సన్, అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్ హెన్రీ, మెడికల్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ అరవిందన్ నాయర్, మెడికల్ సూపరిటెండెంట్ జాకబ్ జోస్, జనరల్ మేనేజర్ నితిన్ సంపత్, దిలీప్ మాథ్యూ, వెంకటరంగం, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ కు 10 వీల్ ఛైర్స్ విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రిలో శాశ్వత ఉద్యోగినిగా 30సం.పాటు న్యూరోసర్జరీ విభాగం నందు (ఏ.యన్.యం) గా పనిచేస్తూ మృతి చెందిన కీ.శే.యం.సుధారాణి జ్ఞాపకార్థం స్విమ్స్ ఆసుపత్రికి రూ. 50,000/- (రూ. యాభై వేల రూపాయల) విలువచేసే 10 వీల్ ఛైర్స్ బుధవారం స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయ ఆవరణలో స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ కి అందజేశారని మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు.కీ.శే.యం.సుధారాణి గారి భర్త సి. సత్య కిషోర్ మాట్లాడుతూ..నా భార్య అయిన కీ.శే.యం. సుధారాణి గారి జ్ఞాపకారం స్విమ్స్ న్యూరో సర్జరీ విభాగం నందు 30 సం.లుగా ఎ.యన్.యం గా పనిచేస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందిదని ఆమె జ్ఞాపకార్థం రూ. 50,000/- (రూ. యాభైవేల రూపాయల) విలువగల 10 వీల్ ఛైర్స్ విరాళంగా ఇచ్చానని తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ కీ.శే.యం. సుధారాణి స్విమ్స్ కు చేసిన సేవలను కొనియాడారు, విరాళం ఇచ్చిన సి. సత్య కిషోర్ మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ వీల్ ఛైర్స్ ను పేషెంట్ల సౌకర్యార్థం వినియోగిస్తామని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో

పేదలకు వైద్యం

----- **చైర్మన్ హలీం భాష** -----

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణ పరిధిలోని తూర్పు మగసాలలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చైర్మన్ అలీమ్ భాష పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో నిరుపేదలందరికీ ఆధునిక వైద్యం అందుతుందన్నారు ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు దీనివలన మారు మూల ప్రాంతాల్లో నివసించే నిరుపేదలందరికీ వైద్యం అందించడానికి అవకాశం ఉంటుందన్నారు ఆరోగ్యశ్రీ ద్వారా 20 లక్షల వరకు నిరుపేదలకు వైద్యం అందించడానికి అవకాశం తీసుకోవడం జరిగిందని తెలియజేశారు ప్రజలు సైతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాంతమ్మ సుప్రియ కాళిదాసు వైసిపి నాయకులు రమణా కృష్ణయ్య డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర -కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్కు మార్ ఆధ్వర్యంలో కే. నరసింహులు రెడ్డి జ్ఞాపకర్థంగా కుటుంబ సభ్యులు శనివారం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో 3 వందల మందికి అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ 'పేదలకు అన్నదానం చేయడం అభినందనీ యమ న్నారు. ఇలా ప్రతి భక్తుడు ముందుకొచ్చి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం, శనివారంలోనే కాకుండా దాతల ఇష్టానుసారం రోజూ నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకొని తమ దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పట్టు రైతులకు ,రీలర్లకు పెండింగ్ ఇన్సెంటివ్‌లను ఇవ్వాలి

విశాలాంధ్ర - పలమనేరు : పట్టు రైతులకు, మరియు రీలర్లకు పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్ లను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని పట్టు రైతు సంఘం నాయకులు గురుమూర్తి శెట్టి డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేర్ పట్టణంలో గల సిల్క్ ఫార్ వద్ద పట్టు రైతులు ,రీలర్లు, ఇన్సెంటివ్ కోసం నిరవేదిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా పట్టు రైతులు మాట్లాడుతూ ఎంతో కష్టపడి మల్బరీ సాగు చేస్తున్నమని, సక్రమమైన గిట్టు పాటు ధర లేక పట్టు రైతులు నష్టపోతున్న విషయం గత ప్రభుత్వాలు గుర్తించి ఒక్క కేజీ పట్టుగూళ్ళకు 50 రూపాయలు చొప్పున ఇన్సెంటివ్ ప్రకటించారని, అప్పట్లో ఇన్సెంటివ్ అందుతున్నప్పటికీ , జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఒక్క పైసా కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కలు నాటడానికి ప్రోత్సాహక నగదు, పరికరాలకు, పట్టుపురు గులకు వాడే మందులపై ,యంత్రాలుత తదితర పరికరాలపై రాయితీలు ఇచ్చే వారిని ప్రస్తుతం అవి ఏ మాత్రం పట్టు రైతులకు అందలేదని, ఈ విష యాన్ని నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయి, నాయకులకు, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న కనికరము లేక పట్టు రైతులను అనాధులను చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ గతంలో పట్టు రైతులకు ఇస్తున్న , పెండింగ్ ఇన్సెంటివ్ తో పాటు రైతులను మంజూరు చేసే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, చంద్రప్ప గౌడు, రిజ్వాన్, అమానుల్లా, ఆనంద రెడ్డి, మునిరత్నం రెడ్డి, కరుణాకర్ శెట్టి గోవిందు, మౌలా పట్టు రైతులు, రీలర్లు పాల్గొన్నారు.

బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి



విశాలాంధ్ర -తిరుపతి : బలిజ ఉద్యోగుల అభ్యుదయ సేవా సమితి (బీస్) నూతన సంవత్సర డైరీ 2024 ని చదలవాడ కృష్ణ మూర్తి , ఎక్స్ చైర్మన్ టి .టి .డి మాజీ శాసనసభ్యులు కి బీస్ అధ్యక్షులు ల నీలం నరేంద్ర నాథ్, ప్రధాన కార్యదర్శి, తోకల అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు ఇరివిశెట్టి వేంకటాద్రి అందజేశారు.ఈ సందర్భంగా చదలవాడ కృష్ణ మూర్తి మాటాడుతూ భవిష్యత్తులో "బీస్"కు నా పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బీస్ ఉపాధ్యక్షులు తోట మధుసూధన రావు గారు , బీస్ ఉపాధ్యక్షులు శ్రీ తోట లక్ష్మీనారాయణ, బీస్ ఉపాధ్యక్షులు కె .వి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

జిల్లా అధ్యక్షులు రావిళ మాధవ నాయుడు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : అన్న నందమూరితారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఉదయం 10గంటలకు పుత్తూరు పట్టణం కార్వేటినగరం కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తారని.ఉదయం 11గంటలకు కెనరా బ్యాంకు ఎదురుగా ఉచిత మెగా వైద్య శిబిరం మరియు అన్నదాన కార్యక్రమంనిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కుటుంబ సభ్యులు, అన్న అభిమానులు, బాలకృష్ణ అభిమానులు, కార్మిక, కర్షక, యువత, మహిళలు ముఖ్యంగా నగరి నియోజ కవర్గం లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించి జయప్రదం చేయవలసిందిగా శిబిర నిర్వహ కులు, టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులురావిళ్లమాధవ నాయుడు, పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ బి.ఆర్.యుగంధర్, మాజీ వైస్ ఛైర్మన్ ఏ.ఆనంద్,22వవార్డు అధ్యక్షుడు కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల నిమాయకం పట్ల హర్షం

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిలను నియమించడం పట్ల పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణ స్వామి హర్షం వ్యక్తం చేశారు. వైయస్ షర్మిల మంచి నాయకురాలని ఆమె నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. షర్మిలకు పిసిసి పగ్గాలు అప్పగించడంతోపాటు మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు కాంగ్రెస్ అత్యున్నత కమిటీ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం మన రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తున్న దన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని, రాష్ట్రంలో సైతం అనేక ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయండి

ఎఐటియుసి, సిఐటియు, ఐ ఎఫ్ టి యు నాయకులు పిలుపు

విశాలాంధ్ర - చిత్తూరు : అంగన్వాడీ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటం లో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేయాలని తోటి కార్మికులు, బంధువులు స్నేహితులు, శ్రేయోభిలాషులు ను ఎఐటియుసి, సిఐటియు, ఐ ఎఫ్ టి యు నాయకులు పిలుపు ఇచ్చారు. బుధవారం పట్టణంలో ని ఐసిడిస్ కార్యాలయం ముందు 37 వ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు పిలుపుమేరకు "కోటి సంతకాలతో ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం అందించాలని" నిర్ణయించడం జరిగిందని అంగన్వాడీ లకు మనందరం తోడుగా ఉండి ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు లక్ష మందికి పైగా గత 37 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాను ఇచ్చిన హామీ మేరకు జీతాల పెంపుదలను కూడా మొండిగా నిరాకరిస్తూ పైగా అంగన్వాడీలను ఉద్యోగాల్లో నుండి తొలగిస్తామని పదేపదే బెదిరింపులకు పాల్పడుతున్నదన్నారు. అంగన్వాడీలు ప్రభుత్వ బెదిరింపులను ఖాతరు చేయకుండా ధైర్యంగా గత నెలరోజులు పైగా నిరవధిక సమ్మె పోరాటం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ లకు జీతాలు లేక ప్రతి రోజూ పలు కేంద్రాలలో ఉన్న శిబిరాలకు రాను పోను రవాణా ఖర్చులు అదనంగా భరిస్తున్నా రని అంగన్వాడీ పోరాటానికి సంఘీభావంగా ఎవరికి వారు తమకు తోచినంత నిధి ని ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల్ రాజు,ఎఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి శాంతి, ఐ ఎఫ్ టి యు కార్యదర్శి ఇషాద్,అనసూయ ధనమ్మ రాధ గోవిందమ్మ లత అబీదా , రాధ పాల్గొన్నారు.

వైభవంగా కోదండరామస్వామి తెప్పోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కోదండరామ స్వామి తెప్పోత్సవం గూడూరు అభివృద్ధి ప్రదాత కనుమూరు హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూలతో అందంగా అలంకరించిన తెప్పలో శ్రీరాములు వారి ఉత్సవం నిర్వహించారు. కనుమూరు హరిచంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. తెప్పోత్సవం కోసం కోనేరును విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో కోనేటిమిట్ట నూతన శోభను సంతరించుకుంది

దగ్గుపాటి పురంధేశ్వరికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరికి ఆ పార్టీ నేత అమ్ముపాలెం రమణారెడ్డి బుధవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పురంధేశ్వరిని స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సన్మానించారు. బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

దేవస్థానం భూమి జోలికి రావద్దు

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ భూములను ఎవరు ఆక్రమించరాదని పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్ రావు హెచ్చరించారు పలుచోట్ల దురాక్రమణలకు పాల్పడరాదన్న హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు చౌడేపల్లి పట్టణ నడిబొడ్డున బస్టాండ్ నుంచి 180/8ఏ మూడు ఎకరాల 94 సెంట్లు భూమిలో ఎవరు ఎలాంటి కట్టడాలు క్రయ విక్రయాలు జరగరాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమలాకర్ హెచ్చరించారు స్థానిక బస్టాండులో అదేవిధంగా నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో బోర్డులు ఏర్పాటు చేశారు వేణుగోపాల స్వామి ప్రధానార్చకుడు వశిష్టాచార్యులు ఆలయ సిబ్బంది హరి స్థానికులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత పత్రపల్లి

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి కబడ్డీ పోటీల్లో పత్రపల్లి కి చెందిన టీం విజేతగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. మొత్తం 25 టీం లు ఈ పోటీల్లో పాల్గొనగా కో ఆర్డినేటర్ సురేష్ బాబు, పీడీలు సుధాకర్, జమున, సాలమ్మ, కళావతి పిఈటీ ఆర్గనైజర్ ఉమాపతి ఆటల పోటీలను పర్యవేక్షించారు. గెలుపొందిన టీంకు స్థానిక ఎంపీపీ యువరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సి. ఎస్. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలు చెట్లు ధ్వంసం చేస్తున్న గజరాజులు

దిక్కుతోచని రైతన్న

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని గట్టు వారిపల్లి లో నివసిస్తున్న సూరిశెట్టి సోమశేఖర్ కు చెందిన చెరుకు తోటలపై గతరాత్రి జంట ఏనుగులు గ్రామము నకు అతి సమీపంలో ఉన్న చెరుకు తోట పై దాడులు చేసాయని తెలిపారు. పంట చేతికి అందే సమయంలో ఈ ఏనుగుల దాడుల వలన ఇటు పంటలు అటు ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. అదేవిధంగా మాసన్నగారి గంగయ్య కు సంబంధించిన అరటి చెట్లు కొబ్బరి చెట్లును ధ్వంసం చేసాయి. సూరిశెట్టి మునిరాజా రెండు బస్తాల వడ్లు బండమీద ఎండపెట్టడం కోసం ఉంచిన వడ్లును తినివేశాయి. పోకల సీతారామయ్య మామిడి చెట్లను విరిచేసాయి. తమయొక్క పొలందగ్గరికి ఉదయం వెళ్లిన రైతులకు జరిగిన సంఘటనలను చూసి కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకొంటున్నారు.

విజేతలకు బహుమతులు అందజేసిన డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర-వెంకటగిరి: గరుడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గంలోని పల్లిపాడు గ్రామము లో జాతీయ యువజన దినోత్సవన్ని పురస్కరించుకుని యువతలో ఉత్సాహన్ని నింపడం కోసం నిర్వహించిన గరుడ ఫౌండేషన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్ పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ క్రీడల వలన యువతకి అనేక రకాలుగా ఉపయోగకరం అని తెలియజేశారు. అనంతరం మొదటి స్థానం లో నిలిచిన చెన్నూరు జట్టుకు కప్పును అందజేసి అభినందించారు. డాక్టర్ మస్తాన్ యాదవ్ అనంతరం గరుడ ఫౌండేషన్ కో- ఫౌండర్ గెరిటి చెంచయ్య యాదవ్ మరియు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పల్లిపాడు యువత ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బిల్లు సిసింద్రీ యాదవ్ , బిల్లు శివ, రఫీ, అశోక్, గల్లా కిషోర్ ప్రవీణ్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల స్థాయి క్రికెట్ పోటీల్లో

విన్నర్స్‌గా నిలిచిన పెద్దఈటిపాకం జట్టు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం జరిగిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో పెద్ద ఈటిపాకం క్రికెట్ టీం నిలిచింది.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను పోరా ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందే.ఇందులో భాగంగానే కబడ్డీ,కోకో , వాలీబాల్, క్రికెట్ వంటి పోటీలను గ్రామ సచివాలయం,మండల స్థాయి, నియోజకవర్గస్థాయి,జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఇటీవల మండలంలో 17 సచివాలయ పరిధిలో జరిగిన క్రికెట్ పోటీల్లో పెద్దఈటిపాకం,సత్యవేడు నాలుగవ సచివాలయం ఫైనల్కు చేరుకుంది.ఈ క్రమంలో పిడి మురళి,పిటి సతీష్,మనీ,వయనీ కుమార్ తదితరుల బృందం ఆధ్వర్యంలో ఈ రెండు టీములు బుధవారం జరిగిన ఫైనల్ పోటీలలో తలపడ్డారు.ఈ నేపథ్యంలో పెద్దఈటిపాకం క్రికెట్ టీం కెప్టెన్గా శివ వ్యవహరించారు. కాగా పెద్దఈటిపాకం క్రికెట్ క్రీడాకారులు 10 ఓవర్లలో 94 పరుగులు చేయగా,సత్యవేడు నాలుగో సచివాలయ పరిధికి సంబంధించిన క్రికెట్ క్రీడాకారులు 9 ఓవర్లలో 64 పరుగులు చేసి ఆల్ అవుట్ అయినట్టు క్రికెట్ క్రీడా పర్యవేక్షకులు సతీష్ పేర్కొన్నారు.దీంతో మండల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో పెద్దఈటిపాకం క్రికెట్ జట్టు విన్నర్స్గా నిలిచింది. వీరు నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొనున్నారు. కాగా మండల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో విన్నర్స్ గా నిలిచిన పెద్ద ఈటిపాకం క్రికెట్ జట్టుకు ఈ సందర్భంగా పెద్దఈటిపాకం,చిన్న ఈటిపాకం సర్పంచులు రూబెన్,గోవిందస్వామి,పంచాయతీ సెక్రెటరీ జలజశ్రీ, సచివాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

వీరారెడ్డి మృతికి నివాళులర్పించిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మండలంలోని పెట్లూరు గ్రామ పంచాయతీలోని వైయస్సార్సీపి నాయకులు, నేదురుమల్లి అనుచరులు బత్తినపట్ల వీరా రెడ్డి మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క పార్థవదేహానికి పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

హెల్తీ విలేజ్ జాతీయ వర్క్ షాప్ ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: 18 నుండి 20 వరకు మూడు రోజులు స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భారత పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ వారి సూచనల మేరకు ఆం.ప్ర రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై రెండవ థీమ్ అయిన ఆరోగ్యకరమైన గ్రామం (హెల్తీ విలేజ్) అంశంపై జాతీయ వర్క్‌షాప్ నకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ గారు, ఆం.ప్ర కమిషనర్ పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ శ్రీమతి సూర్య కుమారి, స్పెషల్ కమిషనర్ సిరి ఏర్పాట్లను పర్యవేక్షించారని తెలిపారు. ఈ వర్క్ షాప్ నకు కేంద్ర సహాయ మంత్రి పంచాయితీ రాజ్ శాఖ కపిల్ మోరేశ్వర్ పాటిల్, వివిధ రాష్ట్రాల నుండి రాష్ట్ర స్థాయి అధికారులు, డీపీఓ లు, జడ్పీ సిఈఓ లు ఇతర అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు జడ్పీ చైర్మన్లు, జడ్పీటిసి, సర్పంచ్ లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొననున్నారని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మరియు మన రాష్ట్రం నుండి సుమారు వెయ్యి మంది పాల్గొననున్నారని తెలిపారు. సంబంధిత అంశాలపై వైద్య శాఖ, డిఆర్డిఎ, మెప్మా, టీటీడీ,మహిళా శిశు సంక్షేమ శాఖల స్టాల్ లు ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు.మొదటి రోజు రేపు ఉదయం రిజిస్ట్రేషన్ తదుపరి వర్క్ షాప్ కార్యక్రమాలు 10 గం.లకు ప్రారంభం అవుతాయని, గౌరవ మంత్రుల సందేశం ఉంటుందని, కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ సందేశం ఇస్తారని తెలిపారు. రేపటి రోజున ఉదయం సమావేశం నిర్వహణ అనంతరం మధ్యాహ్నం సంబంధిత అంశాలపై గ్రూప్ డిస్కషన్స్ జరగనున్నాయని, 20వ తేదీన క్షేత్ర సందర్శన ఉంటుందని తెలిపారు.

నేదురుమల్లి సూచనలతో సమ్మెను విరమించిన కార్మికులు

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆప్కాస్ ఎంప్లాయిస్ గత నాలుగు నెలల నుండి జీతాలు అందించడంలో అధికారుల అలసత్వం వహించడంపై మున్సిపల్ కార్యాలయం వద్ద గత 15 రోజులుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను.. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సాయంత్రం మున్సిపల్ కార్యాలయం వద్దకు వెళ్లి అధికారులు సంప్రదింపు చేశారు. మున్సిపల్ అధికారులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే జమయ్యేల ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు మున్సిపల్ కార్మికులకు హామీ ఇవ్వడంతో. సమ్మెను విరమించారు, మరియు వెంకటగిరి మున్సిపాలిటీ లోని విధానలు నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ గారి టైం లోనే ప్రారంభమైందని అందువలన కార్మికులకు నేదురుమల్లి కుటుంబం ఎప్పటికి అన్యాయం చేయదని రామ్ కుమార్ రెడ్డి వివరించారు.

మండల యూత్ అధ్యక్షుడుగా సి. ఎస్. బాలాజీ

విశాలాంధ్ర - వి. కోట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు

గా కొంగాటం పంచాయితీ గంధార మాకులపల్లికి చెందిన సి. ఎస్. బాలాజీ ని నియమించారు. బుధవారం స్థానిక శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడ బాలాజీ ని యూత్ అధ్యక్షుడు గా ప్రకటించారు. ఈ సందర్భంగా బాలాజీ స్థానిక ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్ ల తో కలిసి శాసనసభ్యులు నివాసానికి వెళ్లి వెంకటేగౌడను కలసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టినందుకు రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం సాయశక్తులా ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు.

ఫైనల్స్ కు చేరుకున్న పోలీస్, బెస్ట్ ఫ్రెండ్స్ జట్లు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణం అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సరదా క్రికెట్ క్రీడా పోటీలు బుధవారం రెండవ రోజు పోలీసు, బీఎఫ్ఏ జట్లు సెమీ ఫైనల్స్ కు చేరుకున్నాయి. బుధవారం ఉదయం ఎలక్ట్రికల్ జట్టుపై పోలీసు జట్టు గెలుపొందింది. అలాగే మధ్యాహ్నం పోలీసు, ఎలక్ట్రానిక్ మీడియా జట్లు తలపడగా పోలీసు జట్టు విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకున్నాయి. ఈ క్రీడా పోటీలను బీఎస్ఎఫ్ బృందం సురేష్, మస్తాన్ పర్యవేక్షించారు.

చంద్రబాబు పర్యటనకు స్టేజి పనులకు పూజలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణములో ఈ నెల 19వ తేదీ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్నందున బహిరంగ సభ ప్రాంతము నందు స్టేజి పనులకు పూజలు చేస్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు కురుగొండ్ల రామకృష్ణ మరియు టిడిపి ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరు సాంబశివ రావు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగప్రసాద్, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కార్యదర్శి జన్ని రమణయ్య, రాష్ట్ర కార్యదర్శులు గంగోటి నాగేశ్వర రావు, మస్తాన్ యాదవ్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త గూడూరు వెంకటేశ్వర్లు, వెంకటగిరి నియోజకవర్గ ముఖ్య నేతలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా మాదిగలకు అవకాశం కల్పించాలి

రామ్ కుమార్ రెడ్డిని కోరిన ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపికలో మాదిగలకు అన్యాయం జరుగుతోందని, ఈ సారి ఎన్నికలలో చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలలో మాదిగ వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం వెంకటగిరిలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాలపల్లి శ్రీనివాసులు మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చేమూరు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కడింపాటి పొలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి మాదిగ, మీడియా ప్రతినిధి పురుగుండ నాగరాజు, డక్కిలి మండల అధ్యక్షులు రాగిపాటి కృష్ణయ్య మాదిగ పాల్గొన్నారు.

చిత్తూరు నుంచి సేలం కు సైకిల్ యాత్ర

విశాలాంధ్ర -చిత్తూరు: దేశంలోని పలు రాష్ట్రాలలో నదుల అనుసంధానానికై సైకిల్ యాత్ర చేపట్టిన తమిళనాడు వాసి తాజాగా చిత్తూరు నుంచి సేలం కు సైకిల్ యాత్రను బుధవారం ప్రారంభించారు. తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా అమ్మయ్యరుకుప్పల గ్రామానికి చెందిన ఎస్. సంజీవ వ బుధవారం మధ్యాహ్నం చిత్తూరు నగరం నుంచి తమిళనాడు రాష్ట్రం సేలం కు సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంజీవి విలేకరులతో మాట్లాడారు. దేశంలో వదుల అనుసంధానం చేయాలని ఈ యాత్రను చేపట్టానని అన్నారు. ఇప్పటికే దక్షిణ భారతదేశంలోని కర్ణాటక , ఆంధ్ర , తమిళనాడు రాష్ట్రాలు ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాలలో సైకిల్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినట్టు చెప్పారు. యాత్రలో భాగంగా అన్ని రాష్ట్రాలలో ఉన్న నదులను అనుసంధానం చేసి వివిధ రాష్ట్రాలలో ఉన్న సాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించినట్లు వివరించారు. సాగునీటి సమస్యలు పరిష్కారం జరగాలంటే దేశంలో నదుల అనుసంధానం చేయడమే మార్గమని తాను భావిస్తున్నట్టు చెప్పాడు. అందుకే నదుల అనుసంధానం ప్రాధాన్యతను వివరిస్తూ ఈ యాత్రను చేపట్టినట్టు సంజీవి తెలిపాడు. గతంలో కూడా రెండు పర్యాయాలు ఇదే రకంగా యాత్రను చేపట్టానన్నారు. ప్రస్తుతం చిత్తూరు నుంచి సేలం కు సైకిల్ యాత్ర చేయడంలో ప్రధానంగా ఈనెల 21వ తేదీన తమిళనాడు రాష్ట్రం సేలంలో డీఎంకే పార్టీ రాష్ట్ర సదస్సు జరగనుందని ఈ సదస్సుకు ముఖ్యమంత్రి స్టాలిన్ రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ సదస్సులో ముఖ్యమంత్రి స్టాలిన్ కు కలిసి నదుల అనుసంధానం గురించి తన అనుభవాలను వివరించనున్నట్లు తెలిపారు.

షోకాజ్ నోటీసులకు సమాధానంగా వినతి పత్రం సమర్పణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 37 వరోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె. సుమారు పది రోజుల మునుపు అంగన్వాడి ఉద్యోగులు విధుల్లోకి చేరాలంటూ ఆంక్షలతో కూడిన షోకాజ్ నోటీసులను ప్రభుత్వం జారీ చేయడంతో,ఆ నోటీసులకు సమాధానంగా వినతి పత్రం ఐసిడిఎస్ అధికారినికి సమర్పించడానికి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి సిడిపిఓ సునందా దేవి కి సమర్పించగా సిడిపిఓ సునంద దేవి మాట్లాడుతూ షోకాజ్ నోటీసులను తీసుకున్న మీరు వెంటనే విధుల్లోకి చేరాలంటూ తెలిపారు. అయితే అంగన్వాడీ ఉద్యోగులు మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చేవరకు మేము ఈ సమ్మెను కొనసాగిస్తామని తెలిపి వినతిపత్రాలను సమర్పించారు.

వైద్యులపై దాడి అమానుషం-ఐఎంఏ ఆగ్రహం

విశాలాంధ్ర- పీలేరు: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఈ నెల 18న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిపై వైద్యానికి తీసుకు వచ్చిన రోగి సహాయకులు దాడి చేయడం అమానుష మని,దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐఎంఏ అధ్యక్షులు చంద్రశేఖర్, సెక్రెటరీ పవన్ కుమార్, ట్రెజరర్ ఈశ్వర సురేంద్రలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు తమ, తమ విధుల పట్ల విధులను నిర్వర్తిస్తుంటారని ఈ తరుణంలో ఈ నెల 15న రాత్రి పాయి జన్ తీసుకున్న పేషంట్ తో పాటు వచ్చిన రోగి సహాయకులు డ్యూటీలో ఉన్న వైద్యున్ని పనికిరాని అసభ్య పదజాలతో దూషిం చి వైద్య సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అందుబాటులో ఉన్న వైద్య పరికరాలతో దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. యుద్ధ ప్రాతి పదికన విధుల్లో ఉన్న వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తక్షణమే పాయిజన్ తీసుకున్న రోగికి చికిత్సలు చేస్తుంటే రోగి సహాయకులు తమ ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోయి ఇంకా త్వరగా చికిత్సలు అందించాల అనడం ఒక ఎత్తైతే, వైద్యులు రోగికి చేస్తున్న చికిత్స పట్ల వీరి అరుపులతో,దాడులతో బెంబేలెత్తి పోయారని అన్నారు.అంతేకాకుండా అక్కడ ఉన్న పరికరాలను ధ్వంసం చేశారని ఇటువంటి చర్యలకు ఐఎంఏ మాత్రం సహించదని ఈ దాడికి పాల్పడ్డ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని వెంటనే శిక్షించాలని ఇలాంటివి పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అల్టిమేటం చేసింది.

రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రావు దాస్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-మదనపల్లి : రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ సౌత్ ఇండియా అధ్యక్షులు గంపల గంగరాజు, రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులకుంట్ల హరిబాబు, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ టేకు పల్లి శ్రీనివాసులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బొగ్గిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ రామదాసు నూతన కమిటీ ఏర్పాటు చేశారు.

నూతన కమిటీ: జాతీయ ప్రధాన కార్యదర్శి మక్కినేని వేణుగోపాల్, కొత్త ఉడుము శంకర సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి, సౌత్ ఇండియా యూత్ ప్రెసిడెంట్ వీరయ్య, సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నం శ్రీరాములు, రాయలసీమ స్పోక్ పర్సన్ నందకుమార్, రాయలసీమ సెక్రెటరీ చెన్నం నాగరాజు, అన్నమయ్య జిల్లా యూత్ అధ్యక్షుడు శివకుమార్, అన్న మయ్య జిల్లా సెక్రెటరీ శశి కుమార్, అన్నమయ్య జిల్లా స్పోక్ పర్సన్ తలారి కృష్ణప్ప, మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రాగి పిండి రమణ, నిమ్మనపల్లి మండల వైస్ ప్రెసిడెంట్ బాలే శ్రీనివాసులు , దేగల రామకృష్ణ వాల్మీకి కుల పెద్దలు, వాల్మీకి కుటుంబ సభ్యులు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

విష జ్వరంతో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-రామసముద్రం : విష జ్వరంతో విద్యార్థిని మృతి చెందిన సంఘటన బుధవారం అన్నమయ్య జిల్లా రామసము ద్రం మండలంలో జరిగింది కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు మండలంలోని కురిజల పంచాయతీ దొడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణకు ముగ్గురు సంతానం విష్ణు ప్రియ మధుర రజిని గౌతమ్ నంద వీరిలో విష్ణు ప్రియ (14) కురిజల స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతుండగా అనా రోగ్య కారణాలవల్ల పాఠశాలకు నిలిపివేశారు ఈ నేపథ్యంలో గడచిన వారం రోజుల నుండి తీవ్ర జ్వరం వచ్చింది చికిత్స నిమిత్తం పుంగనూరు మదనపల్లి లలో పలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సలు చేయించారు ఫలితం లేకపోవడంతో మంగళవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు తమ కళ్ళముందే కన్న కూతురు కాటికి పోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు స్వగ్రామం దొడ్డిపల్లెలో మృతురాలికి అంత్యక్రియలు నిర్వహించారు.

రా.. కదలిరా.కార్యక్రమానికి గ్రామాల వారీగా తరలిరండి

టీడీపీ శ్రేణుల సర్వసభ్య సమావేశంలో జాతీయనేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: 24న పీలేరులో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి,ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు 2024ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా రా.. కదలిరా. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న బహి రంగ సభను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో టీడీపీశ్రేణులు, ముఖ్యంగా టీడీపీకార్యకర్తలుతరలిరావాలని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు మండల, గ్రామీణ ప్రాంత టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలకు పిలుపు నిచ్చారు.ఆయన పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన క్షేత్ర స్థాయి,భూత్ స్థాయిలో తమకు అనుకూలంగా ఉన్న వాహనాల్లో పెద్దఎత్తున తరలి వచ్చి కార్యక్రమానికి విజయవంతం చేయాలన్నారు.అదేవిధంగా ఎస్సి, ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల కార్పోరేషన్లను నిర్వీర్యం చేస్తూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాలను తూట్లు పొడిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గద్దె దింపడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు.అపద్దాలుచెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని అన్నారు.రాష్ట్రంలోఅన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, దుర్మార్గపు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ,రాష్ట్రంలో మళ్ళీ పూర్వవైభవం రావాలని అందుకుఅందరూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని అన్నారు.ఈ కార్య క్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

నల్లారి కిషోర్‌ను కలసిన వల్లిగట్ల రెడ్డెప్ప

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు టీడీపీ పార్టీ ఆఫీసు లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, పుంగనూరు టీడీపీ సీనియర్ నాయకుడు వల్లిగట్ల రెడ్డెప్ప కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ గెలుపే లక్ష్యంగా పెట్టుకొని జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారం తథ్యమని, ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడును చేస్తామని వల్లిగట్ల రెడ్డెప్ప జోష్యం పలికారు.

చంద్రబాబు సభా స్థలాన్నిపరిశీలించిన కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 24న చంద్రబాబు పీలేరు పర్యటన సందర్భంగా సభాస్థలిని, సభ ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలు, శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన సంయుక్త కలయికలో నారా చంద్రబాబు నాయుడు పీలేరులో జరిగే బహిరంగ సభకు కార్యకర్తలకు ముఖ్యంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పీలేరు ఐ-టిడిపి,యువకులు,నల్లారి కిషోర్ అభిమానులు,జనసేన జన సైనికులు, ప్రతి ఒక్కరు సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. అంతే కాకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని దశ దిశ నిర్దేశం చేశారు. కిషోర్ కుమార్ రెడ్డి తో పాటు పీలేరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మిద్దె పైనుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : భవన నిర్మాణం పనులు చేస్తున్న ఓ మహిళ ప్రమాదవశాత్తుమిద్దె మెట్లపై నుంచి కిందపడింది. బుధవారం మదనపల్లి పట్టణం లో జరిగిన ఘటనపై బాధితురాలు కుటుంబ సభ్యులు రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక బికెపల్లి కాలనీలో కాపురం ఉంటున్న మల్లికార్జున భార్య రేణుకమ్మ (45) తన నూతన ఇంటి నిర్మాణం పనులు పనుల్లో ఉండగా, మధ్యాహ్నం మెట్లు దిగే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితికి చేరుకుంది. సహచరుల సాయంతో కుటుం బీకులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఆమెకు మెరుగైన వైద్యం అందించారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించడంతో కుటుంబీకులు వెంటనే ఆమెను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటన పై రెండవ పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి :భార్యపై భర్త కొడవలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన బుధవారం సాయం త్రం మదనపల్లిలో తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబంధించి వివరాలు.. చౌడేపల్లికి చెందిన నగేష్ 8 ఏళ్ల క్రితం మదనపల్లి కొత్త ఇండ్లలో ఉంటున్న హేమలతను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. హేమలత మదనపల్లి పట్టణంలోని సిటిఎం రోడ్డు లోని ప్రసాద్ ఇఎన్ టి ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంది. ఆసుపత్రికి వచ్చి పోతున్న సమయంలో భార్య మరొకరితో మాట్లాడుతోందని అనుమానం పెంచుకున్న భర్త నగేష్ సంసారంలో చిచ్చు రేగింది. సజావుగా సాగిన వీరి సంసారంలో భార్యపై భర్త అనుమానం పెంచుకొని తరుచు గొడవలకు పడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం నగేష్ తన భార్య పని చేస్తున్న ఆసుపత్రి వద్దకు చేరుకుని అక్కడే కొడవలితో భార్యపై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు కేకలు విని స్థానికులు అడ్డుకున్నారు. అపస్మారక స్థితికి చేరుకున్న బాధ్యతలని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య చికితలు అందిస్తున్నారు. సమాచారం అందుకున్న మదనపల్లి డిఎస్పీకేసప్ప సిఐ వలి బసు, ఎస్సైలు వెంకటసుబ్బయ్య తదితరులు జిల్లా ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రురాలిని పరిశీలించి ఘటన గల కారణాలపై ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఘటనకు కారణమైన బాధితురాలు భర్త నగేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా జమున

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గా జామున బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డా.మురళీధర్ ఇంచార్జి ప్రిన్సిపాల్ గా పనిచేసే వారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా జామున బాధ్యతలు చేపట్టడంతో ఆయన ఇక్కడే ప్రొఫెసర్ గా కొనసాగనున్నారు. ఈ క్రమంలో నెల్లూరు వైద్య కళాశాలలో అనస్థీషియా ప్రొఫెసర్ గా పనిచేస్తున్న జాముని పదోన్నతిపై మదనపల్లి మెడికల్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలో మెడికోలు, సిబ్బందిని కలుపుకుని వారి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

22న ఓటర్ల తుది జాబితా విడుదల

- జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర -చిత్తూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 22న తుది ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగుతుందని ఇప్పటికే జిల్లాలో ఫారం 6, ఫారం 7 ఫారం -8 లకు సంబంధించి విచారణ పూర్తి అయిందని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ తెలి పారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇంటింటి వెరిఫికేషన్ పూర్తి అయిందని క్షేత్ర స్థాయి లో విచారణ చేయడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. డిసెం బర్ 9 వరకు వచ్చిన క్లైమ్ ల ను పూర్తిస్థాయిలో విచారణ చేయడం జరిగింద న్నారు. నోటిఫికేషన్ వచ్చేంతవరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కళాశాలలు ఇతర ప్రాధాన్యత గల ప్రదేశాల వద్ద ఈనెల 25న ఈవీఎంలపై అవగాహన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు అయిన ఓటర్లు ఒకే చోట 1400 కు పైగా ఉంటే మరో పోలింగ్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుంచి భాస్కర్, పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్ వైఎస్ఆర్సిపి నుంచి ఉదయకుమార్ లు ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సిద్ధం

- ఓటర్ నమోదు అధికారి హరిత

విశాలాంధ్ర- తిరుపతి : ఓటర్ల తుది జాబిత సిద్ధమవుతున్నదని, ఓటర్ల జాబితాకు సిద్ధం చేసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిదులు, బూత్ లెవల్ ఏజెంట్ల సహకారంతో బూత్ లెవల్ ఆఫిసర్ల కృషితో ఓటర్ల తుది జాబితాను తప్పులు జరగకుండా సిద్ధం చేస్తున్నామని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కమిషనర్ హరిత ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల తుది జాబితా జనవరి 22న వస్తుందని, ఇప్పటి వరకు అందిన ఫిర్యాదులు, ఆర్జీలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఓటర్లకు అవగాహన కోసం ఓటింగ్ సమయంలో వినియోగించే ఈవియంలను ప్రత్యేక వాహనం ద్వారా నగరంలో అవగాహన నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈవియంలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిపించామని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలపై, వారికి వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి ఓటర్ నమోదు అదనపు అధికారులు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంక టరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ సంక్రాంతి మహోత్సవాలలో భాగంగా కొండచుట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధవారం చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా ప్రతిఏటా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోనే ఆయన పులివర్తి సుధా రెడ్డి ద్వారా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పింప చేసారు. పులివర్తి సుధారెడ్డి పట్టువస్త్రాలు తో తమ పార్టీ శ్రేణులు తో కలిసి పాతపేట వినాయక స్వామి ఆలయం నుండి మంగళవాయిద్యాలు మేళతా ళాలు నడుమ శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయం చేరుకున్నారు. భారీ ఎత్తున మహి ళలు మంగళ హారతులు పట్టారు. ఆలయంలో అర్చకులకు సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పులివర్తి సుధారెడ్డితో పాటు పార్టీ నేతలు, కార్యక ర్తలు భారీగా తరలివచ్చారు. గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి రక్షించి పాడిపం టలతో సంవృద్ధిగా ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలి పారు. ఆలయం వద్ద పోలీసుల అనాలోచిత నిర్ణయంతో ఏర్పడిన స్వల్ప వివా దంపై ఆమె పోలీసులను నిలదీశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున ఆమె వెంట నడిచారు. ఆలయ అధికారులు ఆమెను సాద రంగా ఆహ్వానించి దర్శన భాగ్యం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందించారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డిని కలసిన ఎస్వీయూ వీసీ

-తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సత్కారం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. వీసీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన వీరిద్దరినీ తొలిసారిగా కలసి శాలువతో సత్కరించారు. అనంతరం వీసీ శ్రీకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత చదువులకై వచ్చే ఎంతో మందికి మంచి జరిగేలా విశ్వవిద్యాలయంను ఉన్నతస్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

ఏప్రిల్ నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

విశాలాంధ్ర -తిరుమల: శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా టీటీడీ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ నెల తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది.ఇందులో భాగంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జనవరి 18వ తేదీ ఉదయం 10 గంటల నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జనవరి 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.వర్చువల్ సేవా టికెట్లను జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.శ్రీవారి వార్షిక వసంతోత్సవం ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు జరుగునుంది. ఇందుకు సంబంధించిన సేవా టికెట్లను జనవరి 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జనవరి 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం, గదుల కోటాను జనవరి 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేస్తారు.వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్ల కోటాను జనవరి 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటాను జనవరి 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు.తిరుమల, తిరుపతిలో వసతి గదుల బుకింగ్ జనవరి 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.ఏప్రిల్ నెలకు సంబంధించి జనవరి 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతికి చెందిన శ్రీవారి సేవ కోటాను, మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను విడుదల చేస్తారు.భక్తులు ఈ విషయాలను గమనించి https://tirupatibalaji.ap.gov.in వెబ్ సైట్ లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు

తితిదే సారె

ఆలయం వద్ద సాదర స్వాగతం పలికిన పాలక మండలి ఛైర్మన్, సభ్యులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి సంక్రాంతి మహోత్సవాల్లో భాగంగా బుధవారం కొండచుట్టు మహోత్సవం జరిగింది. అమ్మవారి కొండచుట్టు ఉత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున సారెను సమర్పించారు. చంద్రగిరి శ్రీ కోదండ రామస్వామి ఆలయం నుంచి సారెను ఊరేగింపుగా తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులతో పాటు టీటీడీ డిప్యూటీ ఈవోలు అమ్మవారి సారెను ఊరేగింపుగా తీసుకువచ్చారు. సారె తీసుకు వచ్చే క్రమంలో పలుచోట్ల భక్తులు పూల దండలు, హారతులు సాదరంగా స్వాగతం

పలికారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయంలో జరిగే సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా కొండ చుట్టు రోజున స్థానిక ఎమ్మెల్యే హోదాలో చెవిరెడ్డి సారెను సమర్పించడం ఆనవాయితీ. అమ్మ వారికి సారెను సమర్పించే క్రతువులో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు కలసి రాగా స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మ వారి ఆలయం వద్ద పాలక మండలి అధ్యక్షులు యారాశి చంద్రశేఖర్ రెడ్డి సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం ఆలయ ఈవో తిమ్మారెడ్డి ఆశీర్వచనం, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీమూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ పున:నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండటంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి నిర్మాణ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా గర్భాలయం పూర్తి చేసి కుంభాభిషేకం జరిగేలా చూడాలని గుత్తేదారుకు సూచించారు. ఆలయ నిర్మాణ పనులు ఒక్క రోజు కూడా ఆగకుండా నిరంతరాయంగా జరిగేలా చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. అమ్మవారి భక్తులకు ఆటంకం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు. పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని, ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని అక్కడి అధికారులకు సూచించారు. అమ్మవారి కొండ చుట్టు ఉత్సవాలకు సారె సమర్పణ కార్యక్రమంలో పలువురు కళాకారులు తమ కళా రూపాలతో భక్తులను అలరించారు. అమ్మవారి వేషధారణలతో పాటు ఆంజినేయుడు, కాళీమాత వేషాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే కేరళ వాయిద్యాలు, డప్పు కళాకారుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.